క్లుప్తంగా

'న్యాయమే గెలిచింది'



ఆర్మూర్‌టౌన్‌: పలు కేసుల్లో కోర్టు తీర్పు తనకు అనుకూలంగా రావడంతో న్యాయమే విజయం సాధించిందని బీజేపీ బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్‌ వెల్లడించారు. పట్టణంలో గురువారం కేసులను ఉపసంహ రించుకున్న రైతులతో కలిసి వివరాలను ఆయన వెల్లడించారు. ఆర్మూర్‌ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డితో కలిసి 2022లో తనపై కక్ష కట్టి అక్రమ కేసులు పెట్టినట్లు తెలిపారు. అలాగే తన సీడ్‌ ప్లాంట్‌ను సీజ్‌ చేయించారన్నారు. కాగ హైకోర్టు తప్పుడు కేసులుగా తీర్పు వెల్లడించిందన్నారు. కక్ష సాధింపు రాజకీయాలు ఎక్కువ కాలంగ నిలబడవని, న్యాయమే గెలుస్తుందన్నారు. రైతులు లింగన్న, ప్రభాకర్‌, లింగం, శ్రీకాంత్‌, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి



బోధన్‌టౌన్‌(బోధన్‌): రాష్ట్రంలోని ప్రభుత్వ అస్పత్రులను బలోపేతం చేయాలని పీవైఎల్‌, పీవోడబ్ల్యూ నాయకులు డిమాండ్‌ చేశారు. పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని గురువారం వారు పరిశీలించారు. ఈసందర్భంగా పీవోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి, పీవైఎల్‌ జిల్లా అధ్యక్షుడు అనీస్‌ మాట్లాడుతూ.. ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. నాయకులు నవీన్‌ కుమార్‌, నాగమణి, నర్సక్క, బీపాషాబేగం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



మోర్తాడ్‌: భీమ్‌గల్‌ మండలం బడాభీమ్‌గల్‌కు చెందిన బీఆర్‌ఎస్‌ నాయకులు జంగం ప్రభు, దండు పోషన్నలు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌ పార్టీ అభివృద్ధికి చేస్తున్న కృషిని చూసి తాము పార్టీలో చేరుతున్నామని ప్రకటించారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ఆర్మూర్‌టౌన్‌: ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎడ్యుకేషన్‌ కమిషన్‌ సభ్యురాలు జ్యోత్స్నరెడ్డి అన్నారు. పెర్కిట్‌ బీసీ బాలుర వసతి గృహాన్ని గురువారం వారు తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, వసతిగృహాలను శుభ్రంగా ఉంచాలని వార్డెన్‌లకు సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌, హాస్టల్‌ వార్డెన్‌లు మచ్చేందర్‌, అర్చన ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి



రుద్రూర్‌: తమ సమస్యలు పరిష్కారించాలని ఆశా కార్యకర్తలు డిమాండ్‌ చేశారు. పోతంగల్‌ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కరణ్‌కు గురువారం ఆశా కార్యకర్తలు వినతిపత్రం అందచేశారు. ఆశా యూనియన్‌ గౌరవ అధ్యక్షుడు నన్నేసాబ్‌ మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల్లో ఆశా కార్యకర్తల డిమాండ్లపై చర్చించాలన్నారు. రూ.18 వేలు ఫిక్స్‌డ్‌ వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్‌ చేశారు.

విద్యార్థులకు ధ్యాన తరగతులు

ఎడపల్లి(బోధన్‌): మండలంలోని పోచారం గ్రామంలో విపశ్యన అంతర్జాతీయ ధ్యాన కేంద్రంలో గురువారం పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ధ్యానంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షకుడు సుబ్రమణ్యం విద్యార్థులతో ధ్యానం చేయించి, వాటి ఉపయోగాలను వివరించారు. ఎంఈవో సాయిలు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రా ద్వారా మడిగెల కేటాయింపు

ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని వీక్లీ బజార్‌లోగల రైతుబజార్‌లో నిర్మించిన మడిగెలను లబ్ధిదారులకు లక్కీ డ్రా ద్వారా కేటాయిస్తామని మున్సిపల్‌ కమిషనర్‌ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 29నుంచి డిసెంబర్‌ 4వరకు రైతు బజార్‌లో గల 58 మడిగెలకు దరఖాస్తులను స్వీకరించామన్నారు. 25మంది దరఖాస్తులు చేసుకున్నారు. కాగా ఈ 25మంది లబ్ధిదారులకు లక్కీ డ్రా ద్వారా మడిగెలు కేటాయిస్తామన్నారు. మిగిలిన మడిగెలకు త్వరలోనే మరోసారి టెండర్లు ఆహ్వానిస్తామన్నారు

నేలలను సంరక్షించుకోవాలి

- అన్నదాతలకు వ్యవసాయశాఖ అధికారుల సూచన
- ఘనంగా ప్రపంచ మృత్తిక దినోత్సవం



ఆలూర్‌లో రైతులకు నేల సంరరక్షణపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు



నందిపేటలో..

సాక్షి నెట్‌వర్క్‌: పంటల దిగుబడి పెరగాలంటే నేలలను సంరక్షించుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు రైతులకు సూచించారు. ఆర్మూర్‌, బాల్కొండ, బోధన్‌ నియోజకవర్గాల్లో గురువారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలూర్‌ రైతువేదికలో అధికారులు రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏవో రాంబాబు మాట్లాడుతూ.. మోతాదుకు మించి ఎరువుల వాడకం వల్ల భూమిలో పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు, వానపాముల సంతతి క్రమంగా క్షీణిస్తోందన్నారు. దీంతో నేలల లవణ సాంద్రత పెరిగి దీర్ఘకాలంలో పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. రైతులు పచ్చిరొట్ట పెంపకం, మట్టి నమూన పరీక్షలు చేయించుకోవాలన్నారు. వాటి ఫలితాల ఆధారంగా నియమిత మోతాదులో ఎరువులను వినియోగించాలన్నారు. అలాగే రసాయన ఎరువులకు ప్రత్యామ్నయంగా జీవ ఎరువులను వాడాలన్నారు. దీంతో దిగుబడులు పెరిగి రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు. నందిపేట రైతు వేదికలో ఏవో జ్యోత్స్న భవాని మాట్లాడుతూ.. భూమి పరిరక్షణ, సుస్థిర వ్యవసాయ పద్ధతులు, మట్టిలో పోషకాల లభ్యతను మెరుగు పరిచే విధానాలను వివరించారు.వేల్పూర్‌ మండలంలోని పడగల్‌ గ్రామంలో ఏవో శృతి భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించారు. కోటగిరి మండలం ఎత్తొండ రైతు వేదికలో ఏవో సందీప్‌ మాట్లాడుతూ.. నేల ప్రాముఖ్యత, మట్టి పరీక్ష సహా పలు అంశాలను రైతులకు వివరించారు. ఏఈవోలు వసుదాం, స్నేహశ్రీ, తిరుమల, సాయిరాం, రాజు, షబ్బీర్‌, నాయకులు ముక్కెర విజయ్‌ తదితరులు పాల్గొన్నారు.



పడగల్‌లో..



ఎత్తొండలో..

ఉపాధి హామీ పనులపై అధికారుల ప్రజా వేదిక



ఎడపల్లిలో మాట్లాడుతున్న డీఆర్డీవో సాయాగౌడ్‌

ఎడపల్లి(బోధన్‌): మండలకేంద్రంలో గురువారం ఉపాధిహామీ పనులపై అధికారులు ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో శంకర్‌ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి డీఆర్డీవో పీడీ సాయాగౌడ్‌ ముఖ్య అతిథిగా విచ్చేశారు. మండలంలో గత ఏడాది కాలంగా నిర్వహించిన ఉపాధి హామీ పనులపై జరిగిన ఆడిట్‌ నివేదికను ఆడిట్‌ బృందం వివరించారు. పనుల్లో జరిగిన అవకతవకలపై వెల్లడించారు. అధికారుల సంతకాలు లేకుండా బిల్లులు చెల్లించారని, పనులు చేసిన వాటికంటే అధనంగా బిల్లులు చెల్లించారని, పనులు చేసిన కూలీలకు ఇంతవరకు కూలీ డబ్బులు ఇవ్వలేదని సామాజిక తనిఖీ బృందం వెల్లడించింది. కూలీలకు ఇవ్వాల్సిన జాబ్‌ కార్డులు ఎడపల్లి గ్రామ పంచాయతీలో పెట్టుకున్నారని, కూలీలకు ఇవ్వడంలేదని వెల్లడించారు. అవకతవకలపై, అవినీతిపై సామాజిక తనిఖీ బృందం వెల్లడించిన అంశాలపై డీఆర్డీవో చర్చించక పోవడం కొసమెరుపు. అధికారులను వివరణ అడగకుండా మరోసారి ఇలా చేయకండి అంటూ సున్నితంగా చెబుతూ తూతూ మంత్రంగా కార్యక్రమాన్ని ముగించారు. అధికారులు అశోక్‌కుమార్‌రెడ్డి, నారాయణ, ఎంపీడీవో శంకర్‌ తదితరులు పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా జీవనభృతి ఇవ్వాలి

రుద్రూర్‌: బీడీ కార్మికులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవనభృతి అందించాలని ప్రగతిశీల బీడీ వర్కర్స్‌ యూనియన్‌ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్‌ డిమాండ్‌ చేశారు. ఈమేరకు గురువారం కోటగిరి తహసీల్‌ కార్యాలయం వద్ద బీడీ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌ గంగాధర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీడీ కార్మికుల సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులు లక్ష్మీ, అనిత, గంగామణి, కళావతి, సావిత్రి, బాగ్య, జమున తదితరులు పాల్గొన్నారు.



కోటగిరి తహసీల్‌ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీడీ కార్మికులు

ధర్నాను జయప్రదం చేయాలి

ఎడపల్లి(బోధన్‌): హైదరాబాద్‌లో ఈనెల 10న వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో చేపట్టనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏషాల గంగాధర్‌ పిలుపునిచ్చారు. ఎడపల్లిలో గురువారం ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను వారు విడుదలచేశారు. గంగాధర్‌ మాట్లాడుతూ.. దివ్యాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.పదివేల పెన్షన్‌ ఇవ్వలన్నారు. జిల్లా అధ్యక్షుడు గైనిరాములు, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్‌ నజీర్‌, మండల అధ్యక్షుడు రాకేష్‌శర్మ, మండల కార్యదర్శి గోవుర్‌, సాయిలు, మండల కోశాధికారి లకన్‌సింగ్‌, గంగాధర్‌, రాజు, గోపాల్‌యాదవ్‌, సాయిలు, షేర్‌ లావణ్య ఉన్నారు.



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

హామీలను అమలు చేయాలి

ఆర్మూర్‌టౌన్‌: ఆటో డ్రైవర్లకు రూ. 12000 నగ దు సాయం, ఆటో మోటర్‌ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్‌ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని ట్రేడ్‌యూనియన్‌ సెంటర్‌ ఆఫ్‌ ఇండియా(టీయూసీఐ) జిల్లా అధ్యక్షుడు ముత్తన్న, సీఐటీయూ మండల కన్వీనర్‌ కూతాడి ఎల్లయ్య డిమాండ్‌ చేశారు. ప్రభుత్వ వైఖ రికి నిరసనగా ఈనెల7న టీయూసీఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో ఆటో మోటర్‌ రంగ కార్మికుల బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈమేరకు పట్టణంలో గురువారం బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాలక్ష్మీ పథకం ద్వారా రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల ఉపాధిపై దెబ్బ తగిలిందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం డ్రైవర్లను ఆదుకోవాలన్నారు. నాయకులు అరవింద్‌, నజీర్‌, శీను, మహమ్మద్‌ అఖిల్‌, అమీన్‌ పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కొనసాగుతున్న ప్రజా విజయోత్సవాలు



చేపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్‌ నాయకులు



నందిపేటలో..

సాక్షి నెట్‌వర్క్‌: ఆర్మూర్‌, బాల్కొండ, బోధన్‌ నియోజకవర్గాల్లో ప్రజాపాలన– ప్రజా విజయోత్సవాలు కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా గురువారం ఆయా నియోజకవర్గాల్లోని పలు మండలాలు, గ్రామాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్‌ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌ పార్టీదన్నారు. కాంగ్రెస్‌ హయాంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దుసుకుపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి వివరించారు. కమ్మర్‌పల్లిలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల్లో ప్రజాపాలన విజయోత్సవాల నియోజకవర్గ కోఆర్డినేటర్‌, శాతవాహన అర్బన్‌ డెవలప్‌రెడ్డి అథారిటీ చైర్మన్‌ కోమటిరెడ్డి నరేందర్‌ రెడ్డి పాల్గొని మాట్లాడారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం నరేందర్‌రెడ్డిని, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డిని మహిళలు సన్మానించారు. వేల్పూర్‌ మండలం సాహెబ్‌పేట్‌ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాల్కొండ బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు రంగు అనిల్‌గౌడ్‌ దుస్తులు పంపిణీ చేశారు. గడ్డం నర్సారెడ్డి, నవీన్‌ పాల్గొన్నారు. అలాగే ఆర్మూర్‌లో ప్రత్యేక పారిశుధ్య పనులను మున్సిపల్‌ కమిషనర్‌ రాజు పరిశీలించారు. కార్యక్రమాల్లో స్థానిక అధికారులు, కాంగ్రెస్‌ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



రెంజర్లలో..



తాళ్లరాంపూర్‌లో..



ఆర్మూర్‌లో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్‌ కమిషనర్‌ రాజు



కమ్మర్‌పల్లిలో నరేందర్‌రెడ్డి, సునీల్‌రెడ్డిలను సన్మానిస్తున్న మహిళలు



సాహెబ్‌పేట్‌ అంగన్‌వాడీ కేంద్రంలో దుస్తులు పంపిణీ చేస్తున్న అనిల్‌గౌడ్‌

సమాచారం..

■ దరఖాస్తుల ఆహ్వానం

నందిపేట్‌(ఆర్మూర్‌): మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సోషల్‌ స్టడీస్‌ బోధనకు అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల స్పెషల్‌ అధికారిణి శాంతికుమారి ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీఈడీ పూర్తి చేసిన మహిళ అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ. 18 వేల వెతనం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెల 8లోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

■ 'ఓపెన్‌' ప్రవేశాల గడువు పెంపు

వేల్పూర్‌: మండల కేంద్రంలోని ఓపెన్‌ స్కూలులో దూరవిద్య ద్వారా ఎస్సెస్సీ, ఇంటర్‌ చదువుకోడానికి ప్రవేశాల గడువును ఈనెల 10వరకు పెంచినట్లు వేల్పూర్‌ స్టడీ సెంటర్‌ నిర్వాహకులు దేవానందం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాల కోసం ఆసక్తి ఉన్నవారు 9440839040, 8522855825 నంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

■ నేడు కుకునూర్‌లో పుస్తకపఠనం

వేల్పూర్‌: మండలంలోని కుకునూర్‌ ఉన్నత పాఠశాలలో గురువారం రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ వర్ధంతి సందర్భంగా విద్యార్థులతో పుస్తకపఠనం నిర్వహించనున్నట్లు తెలుగు ఉపాధ్యాయుడు పతాని గంగాధర్‌ ఒక ప్రకటనలో తెలిపారు. నిరంతరం పుస్తక పఠనంతోనే అంబేడ్కర్‌ విజ్ఞానం సంపాదించి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని ఆయన అన్నారు. ఈ స్ఫూర్తిని విద్యార్థులకు తెలిపేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

ఆర్మూర్‌: పట్టణంలోని భవిత కేంద్రంలో సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. క్రీడాపోటీల్లో విజేతలతో పాటు భవిత కేంద్రానికి వచ్చే దివ్యాంగులకు ఎంఈవో రాజగంగారాం బహుమతులు అందజేశారు. అంతకుముందు వైద్యురాలు అరుణ దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించారు. ఐఈఆర్పీ కిషన్‌, సురేష్‌, ఎంఐఎస్‌ కోర్డినేటర్‌ అలేఖ్య, ఆపరేటర్‌ రఘు, మెసెంజర్‌ రవి, సీజీవీ లావణ్య తదితరులు పాల్గొన్నారు.



భీమ్‌గల్‌లో..

మోర్తాడ్‌: భీమ్‌గల్‌లోని భవిత కేంద్రంలో సర్వశిక్షా అభియాన్‌ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఎంఈవో స్వామి హాజరై, దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. సిబ్బంది జాన్‌విల్సన్‌, రామకృష్ణ, రేణుక, సుమలత, జలంధర్‌, కిషన్‌ పాల్గొన్నారు.

సంక్షిప్తం

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఆర్మూర్‌టౌన్‌: రాష్ట్రస్థాయి సీనియర్‌ బేస్‌బాల్‌ పోటీలకు ఆర్మూర్‌ ఎస్సీ హాస్టల్‌ విద్యార్థులు ఎంపికైనట్లు హాస్టల్‌ వార్డెన్‌ షభానా బేగం తెలిపారు. జగిత్యాల జిల్లాలో జరిగే రాష్ట బేస్‌బాల్‌ పోటీల్లో విద్యార్థినులు ప్రవళిక, జలజ పాల్గొంటారన్నారు. బాలుర పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధానకార్యదర్శి బొజ్జ మల్లేష్‌గౌడ్‌, జిల్లా బేస్‌బాల్‌ అసోసియేషన్‌ ప్రధానకార్యదర్శి వినోద్‌ వారిని అభినందించారు.

సాఫ్ట్‌బాల్‌ పోటీలకు..

అర్మూర్‌ జిల్లా పరిషత్‌ బాలుర పాఠశాల విద్యార్థిని భానుశ్రీ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్‌ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనర్సయ్య తెలిపారు. ఈనెల 7నుంచి 9వరకు ఆర్మూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని వారు తెలిపారు. ఈసందర్భంగా భానుశ్రీని ఫిజికల్‌ డైరెక్టర్‌ బొజ్జమల్లేష్‌, ఉపాధ్యాయులు అభినందించారు.

బినోల సొసైటీ సమావేశం



నవీపేట: మండలంలోని బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గురువారం అధ్యక్షుడు మగ్గరి హన్మండ్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు అంశాలపై చర్చించి, తీర్మానాలు చేశామన్నారు. ఉపాధ్యక్షుడు ఖాజా అసమెద్దిన్‌, డైరెక్టర్లు అంజాగౌడ్‌, విజయ్‌, ప్రదీప్‌రావు, బాలుచందర్‌, రమణరావు, నవీన్‌, సాయన్న, సీఈవో రమేష్‌ ఉన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

రుద్రూర్‌: కోటగిరి మండలం ఎత్తొండ జెడ్పీహెచ్‌ఎస్‌లో గ్రామానికి చెందిన సంఘ సంస్కర్త మండవ ఆదినారాయణరావు వారి తల్లిదండ్రులు, భార్య జ్ఞాపకార్థం గురువారం వృద్ధులకు అన్నదానం, వస్త్రదానం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస్‌రెడ్డి దంపతులు ఐదుగురు పేద విద్యార్థుల విద్యాభ్యాసం కోసం ఒక్కొక్కరికి రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎంఈవో శ్రీనివాస్‌ రావు, హెచ్‌ఎం అలివేలు పాల్గొన్నారు.

బాల్కొండ మండల కేంద్రంలో..



బాల్కొండ: మండల కేంద్రంలో గురువారం లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో కార్మికులకు, వృద్ధులకు దుప్పట్లను ఆర్మూర్‌ రూరల్‌ సీఐ శ్రీధర్‌రెడ్డి పంపిణీ చేశారు. సభ్యులు జ్ఞాన సాగర్‌రెడ్డి, దినేష్‌పటేల్‌, చాకులింగం, పెండెం జీవన్‌, వంశీరెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన బీఆర్‌ఎస్‌ నాయకులు



నవీపేట: మడలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్‌ నాయకులు గురువారం ఎమ్మెల్సీ కవితను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కలిశారు. ఈసందర్బంఆ పలు అంశాలపై వారు చర్చించారు. పార్టీ ప్రతినిధులు అయేషా పాతిమా, నర్సింగ్‌రావ్‌ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం అందజేత



బాల్కొండ: మెండోరాలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పలువురు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారు. బాధిత కుటుంబాలకు గురువారం కాంగ్రెస్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌ రెడ్డి రూ.పదివేల ఆర్థిక సహాయం ప్రకటించగా పార్టీ నాయకులు అందజేశారు.

పాఠశాలకు బెంచీల వితరణ



మోర్తాడ్‌: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకు 15 డ్యూయెల్‌ డెస్క్‌ బెంచీలను పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి గురువారం అందించారు. హెచ్‌ఎం, టీచర్లు పాల్గొన్నారు.

పింఛన్‌ మంజూరు చేయండి

రుద్రూర్‌: తనకు వితంతు పింఛన్‌ మంజూరు చేయాలని యాద్‌గార్‌పూర్‌ గ్రామానికి చెందిన బాధితురాలు శోబాయి కోరారు. ఈమేరకు వారు గురువారం కోటగిరి ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందచేసింది.ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా పింఛన్‌ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది.

యూత్‌ కాంగ్రెస్‌ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక



డొంకేశ్వర్‌(ఆర్మూర్‌): జిల్లా యువజన కాంగ్రెస్‌ ప్రధాన కార్యదర్శిగా డొంకేశ్వర్‌ మండలం నికాల్‌పూర్‌ గ్రామానికి చెందిన బానోత్‌ సుమాన్‌ ఎన్నికయ్యారు. ఇటీవల నిర్వహించిన యువజన కాంగ్రెస్‌ ఎన్నికల ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈసందర్భంగా ఆయనకు మండల కాంగ్రెస్‌ పార్టీ నాయకులు గురువారం శుభాకాంక్షలు తెలిపారు.

బాల్కొండ యూత్‌ ప్రధాన కార్యదర్శిగా..



వేల్పూర్‌: మండలంలోని లక్కోర గ్రామానికి చెందిన ఆత్మరామ్‌ బాల్కొండ యూత్‌ కాంగ్రెస్‌ ప్రధాన కార్యదర్శిగా గురువారం ఎన్నికయ్యారు. తన నియామకానికి కృషి చేసిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్జాతీయ వలంటరీ దినోత్సవం

ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలో గురువరాం లయన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ ఆర్మూర్‌ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వలంటరీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా హెల్పింగ్‌ హాండ్స్‌ బ్లడ్‌ డోనర్స్‌ ఫౌండర్‌ ప్రశాంత్‌ను వారు సత్కారించారు. క్లబ్‌ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్‌, సభ్యులు రఫీక్‌, గుర్రం విజయ్‌నంద్‌, పోల మధుకర్‌, శ్రీధర్‌ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్‌



పీవీఆర్‌ మల్టీప్లెక్స్‌ (ఆర్మూర్‌)

స్క్రీన్‌-2 –	పుష్ప-2(తెలుగు)- 10.15 2.20 6.25 10.30
స్క్రీన్‌-3 –	పుష్ప-2(తెలుగు)-9.30 1.35 5.40 9.45

ఉషా ప్రసాద్‌ మల్టీప్లెక్స్‌ (గీతా ఏషియన్‌)

స్క్రీన్‌-1	పుష్ప-2(తెలుగు)-10.00,2.00, 6.00, 10.00

పీవీఆర్‌ మల్టీప్లెక్స్‌ (వేణు మాల్‌)

స్క్రీన్‌-1	పుష్ప-2(తెలుగు)-10.15 2.20 6.25 10.30
స్క్రీన్‌-2	పుష్ప-2(తెలుగు)-9.30,1.35, .5.40, 9.45
స్క్రీన్‌-3	పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10, 10.15
స్క్రీన్‌-4	పుష్ప-2(తెలుగు)-9.45,1.50, 5.55, 10.20
లలితామహల్‌	పుష్ప-2(తెలుగు)
దేవి	పుష్ప-2(తెలుగు)
నటరాజ్‌	పుష్ప-2 (హిందీ)
విజయ్‌	పుష్ప-2 (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్‌	77,300	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్‌	71,317	– నిజామాబాద్‌ బిజినెస్‌	

మాంసం ధరలు

చికెన్‌	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్‌	200
		లైవ్‌	140
స్కిన్‌లెస్‌	240	మటన్‌	800